# విజ్ఞాన శాస్త్ర అనియత బోధన

## Non Formal Science Education

### వైజ్ఞానిక సంఘాలు(Science Club)

1. విజ్ఞాన శాస్త్ర బోధనలో విద్యార్థుల అభిరుచి మేరకు యాధృచ్ఛిక బోధన వేటి ద్వారా జరుగుతుంది?

జ. వైజ్ఞానిక సంఘం ద్వారా

2. వైజ్ఞానిక సంఘాల్లోని ఏ సూత్రం ఆధారంగా అభ్యసనం ప్రతిబింబిస్తుంది?

జ. చేయడం ద్వారా అభ్యసనం

3. విద్యార్థులకు జ్ఞానాభివృద్ధి అందజేయడంతో పాటు వారిలో నైపుణ్యాన్ని, విలువల్ని అభివృద్ధి చేసేందుకు అవకాశాలు కల్పించేది?

జ. సైన్స్ క్లబ్

4. వైజ్ఞానిక సంఘం వల్ల కలిగే ప్రయోజనాలు?

జ. – భావి శాస్త్రవేత్తలను రూపొందించడం – విద్యార్థులను శాస్త్ర కేంద్రంగా మార్చడం

– శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇవ్వడం

– పరస్పర సహకారంతో, సంఘీభావంతో పనిచేసేట్లు చేయడం

5. సామాన్య శాస్త్ర సంఘం, భౌతిక, రసాయన శాస్త్ర సంఘం, జీవశాస్త్ర సంఘం వంటి వాటిని వేటికి ఉదాహరణలుగా చెప్పొచ్చు?

జ. సాధారణ వైజ్ఞానిక సంఘం

6. ప్రత్యేక అభిరుచి సంఘాలకు ఉదాహరణలుగా వేటిని పేర్కొనవచ్చు?

జ. హామ్ రేడియో క్లబ్, ఫొటోగ్రఫీ క్లబ్, నేచర్ స్టడీ క్లబ్

7. వైజ్ఞానిక సంఘానికి ప్రధాన పోషకుడిగా ఎవరుంటారు?

జ. ప్రధానోపాధ్యాయుడు

8. విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుడు వైజ్ఞానిక సంఘానికి ప్రతిపాదకుడిగా వ్యవహరించాలని సూచించింది?

జ. ఎన్ సీఈఆర్టీ నిపుణుల సంఘం

11. వైజ్ఞానిక సంఘాల్లో సభ్యులుగా ఎవరిని చేర్చుకోవాలి?
జ. విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి, అభిరుచికలిగిన విద్యార్థులను, ఉపాధ్యాయులను

12. వైజ్ఞానిక సంఘం సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన వనరులను కల్పించేవారు?
జ. పోషకుడు

13. వైజ్ఞానిక సంఘ స్థాపనలో దాని రూపకల్పనలో ముఖ్యపాత్ర వహించి కార్యక్రమాల నిర్వహణ, నియంత్రణ, పర్యవేక్షణ చేస్తూ సలహాలు అందించేది?
జ. ప్రతిపాదకుడు/ ప్రాయోజకుడు

14. వైజ్ఞానిక సంఘ కార్యక్రమాల, కమిటీ మీటింగ్‌లో జరిగిన ముఖ్యాంశాలను నమోదు చేసేవారు?
జ. సంఘ కార్యదర్శి

15. వైజ్ఞానిక సంఘానికి కావాల్సిన పరికరాలు, సామాగ్రి కొనడం సభ్యులకు ఇచ్చి పుచ్చుకోవడం భద్రపరచటం లాంటి విధులు నిర్వర్తించేది?
జ. బాండాగార అధికారి

## వైజ్ఞానిక ప్రదర్శనలు

16. విద్యార్థులు వాళ్లు తయారు చేసిన సృజనాత్మకమైన అంశాలను ప్రదర్శించడాన్ని ఏమంటారు?
జ. వైజ్ఞానిక ప్రదర్శనలు (సైన్స్ ఫెయిర్స్)

17. జాతీయస్థాయిలో సైన్స్ ఫెయిర్స్‌ను ఎవరు నిర్వహిస్తారు?
జ. ఎన్‌సీఈఆర్‌టీ

18. రాష్ట్ర, జిల్లా స్థాయిలో విజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించేది?
జ. ఎస్‌సీఈఆర్‌టీ

19. వైజ్ఞానిక ప్రదర్శన ఉద్దేశం?
జ. – శాస్త్రంలో ప్రత్యేక ప్రతిభాపాటవాలు, సృజనాత్మకత ఉన్న విద్యార్థులను గుర్తించడం
– పరిశోధనలో ఆసక్తి, నిర్మాణాత్మక వ్యాసక్తులతో చొరవ కల్పించడం
– భావి శాస్త్రజ్ఞులను గుర్తించడం

20. వైజ్ఞానిక ప్రదర్శనలోని అంశాలు ?
జ. పనిచేసే నమూనాలు, ప్రయోగాలు, స్థిర నమూనాలు, సేకరణలు, చార్టులు, పోస్టర్లు, చిత్రాలు

21. వైజ్ఞానిక ప్రదర్శనలో వేటినీ ప్రదర్శనలో భాగంగా చేర్చొచ్చు?
జ. – వైజ్ఞానిక అంశాలపై చర్చలు
– శాస్త్రంపై వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు
– శాస్త్ర పుస్తకాల ప్రదర్శన, అమ్మకం
– శాస్త్ర అంశాలపై స్లైడ్‌లు, సినిమాల ప్రదర్శన

SAKSHI

22. వైజ్ఞానిక ప్రదర్శన ఎవరి సమష్టి కార్యక్రమంగా భావించొచ్చు?

జ. ఉపాధ్యాయుడు- విద్యార్థులు

23. వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణ కమిటీలో ఎన్ని కమిటీలుంటాయి?

జ. 6 కమిటీలు

24. వైజ్ఞానిక ప్రదర్శన జరిగే తేదీలను, అంశాలను, వారి వారి స్థానాలను బహుమతుల వివరాలను తెలియజేసే కమిటీ?

జ. ప్రచార కమిటీ

25. వైజ్ఞానిక ప్రదర్శనలోని ప్రదర్శనలకు ఎన్‌సీఈఆర్‌టీ వారు రూపొందించిన ప్రమాణాల్లో నవీన కల్పనా శక్తి ఉపజ్ఞత అనే అంశానికి ఎన్ని మార్కులు కేటాయించారు?

జ. 20 మార్కులు

26. వైజ్ఞానిక ప్రదర్శనలో వ్యక్తిగత ఇంటర్వ్యూకి కేటాయించిన మార్కులు ?

జ. 10 మార్కులు

28. అనియత పద్ధతుల్లో విజ్ఞానాన్ని అందించే ప్రముఖ సంస్థల్లో ప్రత్యేక స్థానాన్ని ఆక్రమించినవి?

జ. ప్రదర్శన శాలలు

29. 1959లో బిర్లా పారిశ్రామిక సాంకేతిక ప్రదర్శనశాలను ఎక్కడ స్థాపించారు?

జ. కలకత్తా

30. CSIR అంటే?

జ. Counsil for Scientific and Industrial Research

31. విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ టెక్నలాజికల్ మ్యూజియాన్ని బెంగళూరులో ఎప్పుడు స్థాపించారు?

జ. 1965

32. మ్యూజియం అనే పదం ఏ భాషా పదం నుంచి ఆవిర్భవించింది?

జ. గ్రీకు

33. గ్రీకు భాషలో మ్యూజియం అంటే?

జ. పాఠశాలకి నిలయం అని అర్థం

34. వివిధ రకాలైన వస్తువులను సేకరించి, పొందుపరచి, భద్రపరిచే ప్రదేశంను ఏమంటారు?

జ. మ్యూజియం

35. మ్యూజియంలో ప్రదర్శించే వస్తువులు?

జ. - విద్యార్థులు సేకరించినవి - పాఠశాల యాజమాన్యం కొనుగోలు చేసినవి
- ప్రభుత్వం సరఫరా చేసినవి - ప్రజల నుంచి సేకరించినవి

36. భారత దేశంలో సైన్స్ మ్యూజియాన్ని ఎప్పుడు స్థాపించారు?

జ. 1955 సంవత్సరంలో

37. భారత ప్రభుత్వం మొట్టమొదట కలకత్తాలో స్థాపించిన మ్యూజియం ?

జ. బిర్లా ఇండస్ట్రియల్ టెక్నలాజికల్ మ్యూజియం

38. సైన్స్ మ్యూజియాలు ఉన్న ప్రదేశాలు?

జ. కలకత్తా, బెంగళూరు, ముంబై, పిలాని

39. విద్యార్థులు విజ్ఞాన శాస్త్ర సంబంధ అంశాలను ప్రకృతిలో సంభవించే అనేక అంశాలను వాటి యధార్థ స్థానాలకు వెళ్లి పరిశీలించి వాటిని అభ్యసించడానికి తోడ్పడేవి?

జ. విజ్ఞాన యాత్రలు, క్షేత్ర పర్యటనలు

40. 1972, జూన్ 5న మొట్టమొదటి పర్యావరణ పరిరక్షణ సమావేశం ఎక్కడ జరిగింది?

జ. స్వీడన్

41. పర్యావరణ దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకుంటారు?

జ. జూన్ 5

42. ఐక్యరాజ్య సమితి నిర్వహించిన మానవుడు-పర్యావరణ అనే అంతర్జాతీయ సమావేశం ఎప్పుడు నిర్వహించారు?

జ. 1972లో

43. విద్యార్థుల్లోని భావావేశ సన్నివేశాలు, విజ్ఞాన జిజ్ఞాసలు అంతర్గత శక్తులను బహిర్గతం చేసేవి?

జ. వైజ్ఞానిక ప్రదర్శనలు

44. వైజ్ఞానిక ప్రదర్శనలు మనదేశంలో ఎన్ని స్థాయిల్లో నిర్వహిస్తున్నారు?

జ. 4

1) పాఠశాల స్థాయి 2) జిల్లా స్థాయి 3) రాష్ట్ర స్థాయి 4) జాతీయ స్థాయి

45. రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎవరి ఆర్థిక సహకారంతో నిర్వహిస్తారు?

జ. ఎస్‌సీఈఆర్‌టీ

46. జిల్లా స్థాయిలో నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శనశాలలో ఉత్తమ ప్రదర్శనలను గుర్తించడానికి పరిగణనలోకి తీసుకునే అంశాలు?

జ. – శాస్త్రీయ దృక్పథం – సహజత్వం – పనితనం
– మన్నిక – ఆర్థికపరమైన విలువ – వ్యక్తిగత ఇంటర్వ్యూ

47. విద్యా బోధన ఏవిధమైన ప్రక్రియ ?

జ. నిరంతర ప్రక్రియ

48. విద్యార్థులకు పాఠ్యాంశం గురించి ప్రత్యక్షానుభవం కలిగించడానికి విద్యార్థులను పాఠశాల పరిసరాల్లోనికి తీసుకెళ్లడాన్ని ఏమంటారు?

జ. క్షేత్ర పర్యటనలు

49. విజ్ఞాన వినోదాల కోసం ఇతర ప్రదేశాలను దర్శించడాన్ని ఏమంటారు?

జ. విజ్ఞాన యాత్రలు/ విహార యాత్రలు

50. వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనల సముదాయంలో విజ్ఞాన శాస్త్ర విద్య అనే పుస్తక రచయిత?

జ. నార్మన్ జోన్స్

51. మన రాష్ట్రంలోని వైజ్ఞానిక ప్రదర్శనశాల?

జ. బిర్లా సైన్స్ సెంటర్

52. వస్తు ప్రదర్శన శాలకు కావాల్సిన వస్తువులను సేకరించే ప్రదేశాలు?

జ. – ప్రజావస్తు ప్రదర్శన శాలలు – గృహాలు – స్థానిక దుకాణాలు, పరిశ్రమలు
– కసాయి దుకాణాలు – సైంటిఫిక్ సప్లైహోస్

53. టెలివిజన్‌ను కనుగొన్నది?

జ. జెయల్ బయర్డ్

54. జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను సంవత్సరానికి ఎన్నిసార్లు నిర్వహిస్తారు?

జ. 1

55. విజ్ఞాన యాత్రల్లోని రకాలు?

జ. – సొంత విద్యాలయాల సందర్శన
– సామాజిక యాత్రలు
– యాత్రలు/ విహారాలు
– పరస్పర విద్యాలయాల సందర్శన
– వ్యక్తిగత సదర్శనలు

# విజ్ఞాన శాస్త్రాన్ని జనరంజకం చేయడంలో అనియత సంస్థల పాత్ర

56. భారతదేశంలోని 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించాలని సూచించే ఆర్టికల్ ?

జ. ఆర్టికల్ 45

57. పాఠశాల విద్యావిధానంలో శాస్త్ర బోధనను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకతను వివరించింది?

జ. జాతీయ విద్యావిధానం 1986

58. శాస్త్ర విద్యను నియత విద్యా ప్రక్రియతోపాటు అనియత, వయోజన విద్యాపద్ధతులను ఉపయోగించడాన్ని ప్రోత్సహించింది?

జ. జాతీయ విద్యావిధానం – 1986

59. అనియత శాస్త్ర బోధనా సంస్థలు ?

జ. – కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ – ఏకలవ్య శాస్త్ర బోధనా ప్రాజెక్టు – జనవిజ్ఞాన వేదిక
– ఢిల్లీ సైన్స్ ఫోరమ్ – విక్రమ్ సారాబాయ్ కమ్యూనికేషన్ సైన్స్ సెంటర్

60. కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్‌ను ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

జ. 1963లో

61. కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ఎన్ని అంశాల్లో తన కార్యక్రమాలు చేపట్టింది?

జ. 8

62. ప్రాథమిక తరగతులకు మాసపత్రిక ?

జ. యురేకా

63. కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ సెకండరీ విద్యార్థులకోసం ప్రచురించిన మాసపత్రిక?

జ. శాస్త్ర కేరళం

64. శాస్త్ర గతి అనే మాసపత్రికను కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ఎవరి కోసం ప్రచురించింది?

జ. వయోజనుల కోసం

65. కేరళశాస్త్ర సాహిత్య పరిషత్ తమ సంస్థ సభ్యులకోసం ప్రచురిస్తున్న పత్రికా ప్రకటన ?

జ. పరిషత్ వార్త

66. అనియత విద్యా కార్యక్రమాల్లో భాగంగా వేటిని నిర్వహిస్తారు?

జ. శాస్త్ర ప్రచార సభలు, శాస్త్ర కేంద్రాలు

67. భారతదేశంలో అనియత శాస్త్ర బోధనా కార్యక్రమాల అమలుకు ఏర్పాటైన మొదటి సంస్థ?
జ. కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్

68. ప్రాథమిక స్థాయిలో, ఉన్నత పాఠశాల స్థాయిలో, కళాశాల స్థాయిలో ప్రతిభాన్వేషణ పరీక్షలు శాస్త్ర క్విజ్‌లువంటి కార్యక్రమాలు చేపట్టే కేరళశాస్త్ర సాహిత్య పరిషత్‌లోని కార్యక్రమం?
జ. నియత చర్య

69. నిశ్శబ్దలోయ ప్రచారం, సామాజిక అటవీ కార్యక్రమాలు ఏ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నారు?
జ. పర్యావరణ విభాగం

70. పొగరాని పొయ్యి ఏ కార్యక్రమంలో భాగంగా ప్రాచుర్యం పొందింది?
జ. పరిశోధన అభివృద్ధి రంగం

71. శాస్త్ర కళాజాతరల్ని, భారత కళాజాతరల్ని వేటిలో భాగంగా జరుపుతున్నారు?
జ. శాస్త్రం-కళ

72. ఏకలవ్య శాస్త్ర బోధనా ప్రాజెక్టును ఎక్కడ స్థాపించారు?
జ. మధ్యప్రదేశ్, హోషంగాబాద్ (జిల్లా)

73. ఏకలవ్య శాస్త్ర బోధనా ప్రాజెక్టును ఏ సంవత్సరంలో 16 గ్రామీణ మాధ్యమిక పాఠశాలల్లో ప్రారంభించారు?
జ. 1972

74. ఏకలవ్య శాస్త్ర బోధనా ప్రాజెక్టులో విజ్ఞానశాస్త్రాన్ని ఏ పద్ధతిలో బోధిస్తున్నారు?
జ. అన్వేషణ పద్ధతి

75. ఏకలవ్య శాస్త్ర బోధనా ప్రాజెక్టును ప్రారంభించింది?
జ. కిషోర్ భారతి

76. ఏకలవ్య శాస్త్ర బోధనా ప్రాజెక్టులో పాల్గొనేవారు?
జ. ఉపాధ్యాయులు, శాస్త్రజ్ఞులు

77. ఏకలవ్య శాస్త్ర బోధనా ప్రాజెక్టు పాఠ్యప్రణాళికలో దేనికి ప్రాధాన్యం ఇచ్చారు?
జ. ప్రక్రియా పద్ధతి

78. ఏకలవ్య శాస్త్ర బోధనా ప్రాజెక్టులో విద్యార్థులను గ్రూప్‌లో నలుగురు చొప్పున చిన్న చిన్న గ్రూపులుగా విభజించే పద్ధతిని ఏమంటారు?
జ. టేలీ

79. ఏకలవ్య శాస్త్ర బోధనా ప్రాజెక్టులో పరీక్షా విధానం ఎలా ఉంటుంది?
జ. వ్యక్తిగత పరిశీలన, విషయ సేకరణ, విషయ విశ్లేషణ వంటి అంశాలకు ప్రాధాన్యం

80. ఆంధ్రప్రదేశ్‌లో బృహత్ స్థాయిలో ఏర్పాటుచేసిన అనియత శాస్త్రబోధన ప్రచార సంస్థ?
జ. జన విజ్ఞాన వేదిక

81. జనవిజ్ఞాన వేదికను ఎప్పుడు ఎక్కడ స్థాపించారు?
జ. 1988 ఫిబ్రవరి 28, విజయవాడ

82. జనవిజ్ఞాన వేదిక సంస్థ ముఖ్య ఉద్దేశం ?
జ. – సామాన్య ప్రజలను అక్షరాస్యులుగా చేయడం
– సాంఘిక, రాజకీయ ఆర్థిక రంగాల్లో అభివృద్ధి చేయడం

83. జనవిజ్ఞాన వేదిక అనేది ఓ?
జ. వాలంటరీ శాస్త్ర సంస్థ

84. జనవిజ్ఞాన వేదిక ఎవరి ఆర్థిక సహకారంతో పనిచేస్తుంది?
జ. భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం

85. NCSTC ని విస్తరించండి?
జ. National Council for Science and Technology Communication

86. NCSTC వారి సహకారంతో పనిచేస్తున్న సంస్థ ?
జ. జన విజ్ఞాన వేదిక

87. రాష్ట్రస్థాయిలో మద్యపాన వ్యతిరేక ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించిన సంస్థ?
జ. జన విజ్ఞాన వేదిక

88. జన విజ్ఞాన వేదిక ప్రచురిస్తున్న బాలల సైన్స్ మాసపత్రిక ?
జ. విద్యార్థి చెకుముకి

89. తెలుగులో వస్తున్న ఏకైక బాలల సైన్స్ మాసపత్రిక అనియత శాస్త్ర బోధనకు ఉపకరించేది ?
జ. విద్యార్థి చెకుముకి

90. జన విజ్ఞాన వేదిక ప్రచురిస్తున్న పిల్లి పురాణం అనేది?
జ. బాల సాహిత్యం

91. జన విజ్ఞాన వేదిక ప్రచురించిన ఒకటవ తరగతి వాచకం పేరు?
జ. తేట తెలుగు

92. జన విజ్ఞాన వేదిక ప్రచురిస్తున్న శాస్త్ర ప్రచార గేయాలుగా వేటిని పేర్కొన్నారు?
జ. ప్రజల ఆరోగ్యం ప్రజల చేతుల్లో అనేది

93. కోనసీమ సైన్స్ పరిషత్‌ను ప్రారంభించింది?
జ. చావలి వెంకట సర్వేశ్వర శర్మ ( సి.వి. సర్వేశ్వర శర్మ )

94. కోనసీమ సైన్స్ పరిషత్‌ను ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ. 1984

95. ఏ సంస్థ నియత, అనియత పద్ధతుల్లో శాస్త్ర బోధనను అందిస్తుంది?
జ. కోనసీమ సైన్స్ పరిషత్

96. కోనసీమ సైన్స్ పరిషత్ దేని కేంద్రంగా పనిచేస్తోంది?
జ. తూర్పుగోదావరి జిల్లా అమలాపురం

97. జాతీయ ప్రతిభాన్వేషణ పథకం రాత పరీక్షలోని అంశాలు?
జ. మేధా శక్తి, విషయ పాండిత్య సామర్థ్యం

98. పాఠశాల్లో ప్రత్యేక ఉపన్యాసాలు, సెమినార్లు, సింపోజియంలు నిర్వహించడానికి అనువైన వేదిక?
జ. సైన్స్ క్లబ్

99. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌వారు ప్రచురించిన విజ్ఞాన శాస్త్ర పత్రిక?
జ. సైన్స్ ప్రోగ్రెస్

100. విజ్ఞాన శాస్త్ర సాంకేతిక విభాగాన్ని ఏ సంవత్సరంలో స్థాపించారు?
జ. 1971

101. 1972లో ఐక్యరాజ్య సమితి నిర్వహించిన 'మానవుడు-పర్యావరణం' అంతర్జాతీయ సమావేశంలో ఎన్ని దేశాలు పాల్గొన్నాయి?
జ. 116